# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 5 ఏప్రిల్ 2024 పేజీలు 8


## మెదక్ ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం..!

- కె.సి.ఆర్ జిల్లా,ట్రబుల్ షూటర్ ఇద్దరికీ సరైన సమాధానం ఇస్తాం..!
- మెదక్ ఎంపీ స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి కీ కానుకగా ఇస్తాం..!



వివరాలు 3లో

## రఘున్న గెలుపు ఖాయం

- బిజేపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు..... వడ్లూరి నారాయణ రెడ్డి
- మళ్లీ కేంద్రంలో బిజేపి అధికారంలోకి వస్తుంది.....
- మోడీ పాలనను ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయి....
- రఘున్న గెలుపు కోసం పార్టీ కార్యకర్తలనీ సైనికుల్లా పని చేస్తాం.
- చెప్పింది చేయడమే బిజేపి సిద్దాంతం.



వివరాలు 4లో

## ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- పోలింగ్ సిబ్బంది కి పక్కా గా శిక్షణ అందించాలి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి ఓ ,
- ఏ పి ఓ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



వివరాలు 5లో

# ఇస్నాపూర్ చౌరస్తాలో... జోరుగా పేకాట శిబిరాల నిర్వహణ

- ఇస్నాపూర్‌చౌరస్తాలో జోరుగా పేకాట శిబిరాల నిర్వహణ.
- కుటుంబాలను రోడ్డుపాలు చేసుకుంటున్న పేకాట రాయుళ్లు.
- ఇస్నా పూర్ చౌరస్తా లోనే నాలుగైదు స్థావరాలు ఉన్నట్లు ఆరోపణలు..
- బానిసలుగా మారి.సర్వం కోల్పోయి..
- చివరకుచితికి పోతున్న బతుకులు.
- పట్టించుకోని అధికారులు.



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; ఒక వ్యసనం మనిషి పతనానికి కారణమవుతుంది. సరదాగా ప్రారంభమైన ఒక దురలవాటు భయంకరమైన రోగంగా మారి ఆ వ్యక్తినే కాకుండా అతని కుటుంబాన్ని అధోగతి పాలు చేస్తుంది. ఐనా మారకుండా వ్యసనపరులు దురల్వాట్ల మత్తులో తమ జీవితాలను చితిమంటల్లో తగలబెట్టుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తా పారిశ్రామిక వాడకు అనుకొని ఉంటుంది.ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు జీవనోపాధికై ఇక్కడికి వచ్చి జీవనం సాగిస్తుంటారు.అయితే ఇక్కడ ప్రధానంగా చెప్పుకునే విషయం పేకాట గురించి.ఈ ప్రాంతం నుండి చాలామంది పేకాట రాయుళ్లు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకు నిత్యం వెళ్లి పేకాట ఆడుతున్నట్లు సమాచారం. ఐతే ఇక్కడే కొందరు పేకాట రాయుళ్ల బలహీనతను ఆసరాగా చేసుకొని ఇస్నాపూర్ లోని కొన్ని ప్రాంతాల్లో ఇండ్లు అద్దెకు తీసుకొని పేకాట ఆడిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి పేకాట స్థావరాల్లో 24 గంటలు పేకాట నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది ఆటకు ఇంత అన్న ఒప్పందంపై పేకాట నిర్వహించే వ్యక్తి వసూలు చేస్తూ పేకాటా ఆడే వారికి మద్యం సరఫరా చేస్తూ పేకాటరాయుళ్ల జేబుల్లకు చిల్లులు పెడుతున్నట్లు సమాచారం. ఈ స్థావరాలకు అలవాటు పడిన ఎంతోమంది పేకాట రాయుళ్లు ఇందులో తమ జీవితాలను బుగ్గి పాలు చేసుకున్నట్లు సమాచారం. ఇక్కడ పేకాట విషయం బహిరంగ రహస్యమే. ఈ పేకాట వ్యవహారంపై పోలీసు శాఖ స్పందించి కఠిన చర్యలు తీసుకుంటే పేకాట స్థావరాలు నిర్వహింపబడతాయా..? ఐనా పోలీస్ శాఖ పెద్దగా పట్టించుకుంటున్న పాపాన పోలేదు అన్న ఆరోపణలు ఉన్నాయి.ఇదే ప్రాంతానికి చెందిన ఓ నేత సైతం ఈ మధ్య పేకాట ఆడుతూ పోలీసులకు చిక్కినట్లు సమాచారం. అంతేకాకుండా గతంలో ఇస్నాపూర్ లోని ఓ బార్,లాడ్జ్ లో స్థానిక నాయకులు పేకాట ఆడుతుంటే అక్కడికి ఆకస్మికంగా చేరుకున్న పోలీసులు విషయాన్ని బయటకి పొక్కకుండా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో పేకాట నిషేధం ఉన్న ఇస్నాపూర్ లో మాత్రం నిర్భయంగా, దర్జాగా పేకాట ఆడుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదు అన్న ఆరోపణలు ఉన్నాయి.పేకాట నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానికులు అంటున్నారు. గత సంవత్సర కాలంలో చాలామంది పేకాట మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకొని రోడ్డున పడ్డట్లు ఇక్కడ ఎవరిని అడిగినా చెబుతారు.అంతే కాకుండా లక్డారం,చిట్కుల్.పాషామైలారం గ్రామాలలో సైతం పేకాట రాయుళ్లు విచ్చలవిడిగా పేకాట ఆడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇందులో లక్డారం గ్రామంలో అడ్డు,అదుపు,చిన్న,పెద్ద తేడా లేకుండా పేకాట కు బానిసలుగా మారి ఇరుకు సందుల్లో,చెట్ల పొదల్లో తమ జీవితాలను చీకటి మయం వైపు మళ్ళిస్తున్నారు.ఇకనైనా స్థానిక పోలీసులు స్పందించి పేకాట స్థావరాలపై దాడులు జరిపీ పేకాట నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

# నిన్న బిజెపి నేడు బిఆర్ఎస్‌లోకి



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ బిబిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుదాం రండి అని మభ్యపెట్టి చేర్పించరని బుధవారం మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ సొంతం పార్టీలో చేరిన కిషన్ రెడ్డి మల్ రెడ్డి బాల్ రెడ్డి కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు బలవంతంగా నిన్న బిజెపి పార్టీలో చేర్చుకున్నారని ఈరోజు తిరిగి మాసంత పార్టీ అయినా బిఆర్ఎస్ లో చేరామని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో కలిసి పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఎంపీటీసీ అంజయ్య గోపాల్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సేవ చేయడం కర్తవ్యంగా భావించాలి

- విహెచ్‌పి జాతీయ సహ సంఘటన కార్యదర్శి వినాయకరావు దేశ్ పాండే.
- ప్రతి హిందువుకు విహెచ్‌పి అండ
- ప్రతి హిందువు విశ్వహిందూ పరిషత్‌కు ఆత్మబంధువే..!
- విశ్వహిందూ పరిషత్ ఉన్నంతవరకు సమాజంలో ఏ హిందువూ అనాథ కాలేదు..!
- కరుణ శ్రీ సేవా సమితి రజోత్సవాల సందర్భంగా భవనం మూడవ అంతస్తు ప్రారంభం
- దాతల సహకారంతోనే కరుణశ్రీ సేవలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సేవ చేయడం అంటే జాలి చూపడం.. దయ చూపడం.. ముష్టి వేయడం కాదు.. సేవ అనేది కర్తవ్యంగా భావించాలి అని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సహ సంఘటన మంత్రి శ్రీ వినాయకరావు దేశ్ పాండే అన్నారు. తమ రక్తసంబంధీకులకు ఏ విధమైన సేవ చేస్తామో.. ఆపద కాలంలో ఏ విధంగా అండగా నిలుస్తామో.. సమాజంలోని దీనుల విషయంలో కూడా అదే విధమైన ప్రేమ చూపాలని పేర్కొన్నారు. కరుణ శ్రీ సేవాసమితి 25వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సైదాబాద్ లోగల కరుణ శ్రీ సేవా సమితి ఆశ్రమాన్ని వినాయకరావు దేశ్ పాండే సందర్శించారు. కరుణ శ్రీ సేవా సమితి అనే స్వచ్ఛంద సంస్థను 1995లో స్థాపించారని.. నేడు అది 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ అంతస్తు భవనం, ఆపై పెంట్ హౌస్ తో పాటు, సోలార్ ప్రాజెక్టును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో హోమం నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి కరుణ శ్రీ సేవా సమితి అధ్యక్షులు ఆచార్య కడారి సత్యమూర్తి అధ్యక్షత వహించారు. విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి శ్రీ సత్యం జి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భోజనం పల్లి నరసింహమూర్తి , రాష్ట్ర కార్యదర్శి శ్రీ శాలివాహన పండరినాథ్ , క్షేత్ర సేవ ప్రముఖ్ శ్రీ బండారి రమేష్ , ప్రాంత సేవా ప్రముఖ్ శ్రీ రాజేందర్ రెడ్డి , కరుణ శ్రీ సేవా సమితి కార్యదర్శి శ్రీ వుప్పాల వెంకటేశ్వర్ రావు సభా ప్రారంభంలో సరస్వతీ మాత, భరతమాత చిత్రపటాలకు పూజ చేశారు. ఈ సందర్భంగా వినాయక రావు దేశ్ పాండే మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి హిందువు తమ ఆత్మబంధువు అనే భావనతో 1964లో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించిందని చెప్పారు. సమాజంలోని ఏ హిందువు కూడా అనాథ కాదని, ప్రతి హిందువుకూ విశ్వహిందూ పరిషత్ ఆత్మబంధువు అని ఆయన చెప్పారు. సృాఎష్టిలోని హిందువులంతా ఒకే కుటుంబమని, వారంతా విశ్వహిందూ పరిషత్ బంధువులని స్పష్టం చేశారు. విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా 6వేల సేవ ప్రకల్పాల ద్వారా సమాజానికి సేవ చేస్తుందన్నారు. ఆకలిగా ఉన్నప్పుడు భోజనం పెట్టి, బాధగా ఉన్నప్పుడు కళ్ళు తుడిచి పంపడం సేవ కాదన్నారు. విద్యా బోధన, ఉద్యోగ కల్పన, ఉపాధి అవకాశాల పై అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించడం, కుట్టు పనులు నేర్పించడం, డ్రైవింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, జూట్ బ్యాగు తయారీ వంటి అనేక స్వయం ఉపాధి కల్పన కేంద్రాలు నిర్వహిస్తూ సమాజానికి చేదోడువాదోడుగా విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 80 శాతం ఎస్సీ ,ఎస్టీ ,గిరిజన, వనజాతి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిని చైతన్యం చేస్తుందన్నారు. కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో విద్య నేర్పితే మతమార్పిడి ఆగిపోతుందని.. క్రైస్తవ మిషనరీల ఆగడాలకు అడ్డుకట్టపడుతుందన్నారు. సమాజంలోని వైపరీత్యాల వల్ల రకరకాల కారణాలవల్ల తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను చేరదీసి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా లక్షలాది గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ హిందూ సమాజానికి అండగా నిలుస్తుందని ఉదాహరణలతో సహా వివరించారు. ఈశాన్య రాష్ట్రాలతో సహా గోవా రాష్ట్రాల్లో విశ్వహిందూ పరిషత్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో క్రైస్తవ మిషనరీల మత మార్పిడి చాలావరకు ఆగిపోయిందని చెప్పారు. విశ్వహిందూ పరిషత్ సేవ ప్రకల్పాల ద్వారా చదువుకున్న వేలాది మంది యువకులు ప్రయోజకులయ్యారని పేర్కొన్నారు.డాక్టర్లు, ఇంజనీర్లు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, చివరకు ఉత్తరప్రదేశ్ ,మహారాష్ట్ర క రాష్ట్రాల్లో మంత్రులుగా, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా గెలిచి సమాజ సేవలో తరిస్తున్నారని వివరించారు. గోవా రాష్ట్రంలో మాతృా ఎమయి పేరుతో కొనసాగుతున్న సేవా సంస్థ రాష్ట్రపతి అవార్డు కూడా అందుకున్నదని గుర్తు చేశారు. సమాజంలోని ప్రతి హిందువులకు విశ్వహిందూ పరిషత్ అండగా ఉంటుందన్నారు. భాగ్యనగర్ లో కూడా నిరుపేద కాలనీలు, వెనుకబడిన ప్రజల చేయూత కోసం విశ్వహిందూ పరిషత్ సేవ ప్రకల్పాలు పనిచేస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 160 ఎస్సీ ఎస్టీ హాస్టల్స్, 33 బాల కళ్యాణ్ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో 500 కు పైగా పాఠశాలలు, 1600కు పైగా వైద్య కేంద్రాలు, 900 సంస్కార శాలలు, 400 శిక్షణ కేంద్రాలు విహెచ్ పి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని వినాయక్ రావు జి చెప్పారు.అంతకుముందు కరుణశ్రీ సేవాసమితి కార్యదర్శి శ్రీ వుప్పాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సంస్థ నివేదిక వివరించారు. విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి సందర్భంగా భవనం మూడవ వంతస్తు నిర్మించుకోవడం సంతోషకరమని, అందుకు దాతలకు కృా ఎతజ్ఞతలు తెలిపారు. సత్యమూర్తి మాట్లాడుతూ... 1995లో విశ్వహిందూ పరిషత్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు దివంగత మాణిక్య చారి గారు కరుణ శ్రీ సేవా సమితి నీ ప్రారంభించారని.. అప్పుడు కేవలం ఐదుగురు విద్యార్థులతో ఆశ్రమం ప్రారంభమైందని.. నేడు 40 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారని చెప్పారు. ఎటువంటి ప్రభుత్వ సహకారం లేకుండా సమాజంలోని ఉదార భావం గల దాతల విరాళాలతో తాము విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని వివరించారు. కార్యక్రమంలో కరుణ శ్రీ సేవా సమితి కోశాధికారి రాజపేట సత్యనారాయణ, గుర్రం సుదర్శన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు జగదీశ్వర్ , రాజేశ్వర్ రెడ్డి, పగుడకుల బాలస్వామి, కుమారస్వామి, శివ రాములు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇప్పటి వరకు రూ.5,31,61,970/- నగదు సీజ్

**మొదటి పేజీ తరువాయి :**పరిష్కరించినట్లు, 6 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 55 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు.జిల్లాలో ఇప్పటి వరకు 5 కోట్ల 31 లక్షల 61 వేల 970/- రూపాయల నగదు, ఒక కోటి 72 లక్షల 46 వేల 788/- రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. 19,179.81 లీటర్ల మద్యం పట్టుకుని 133 కేసులు నమోదు చేసి 132 మందిని అరెస్ట్ చేశామని, 2324 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృాఎందాల ద్వారా 2,72,81,100/- రూపాయలు, పోలీస్ శాఖ ద్వారా రూ. 2,43,01,180/- లు, ఎస్ ఎస్ టీ బృాఎందాల ద్వారా 15 లక్షల 79 వేల 690 రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి టి. పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్ వారాసిగూడలోని షాబాద్ గూడ కౌసల్ నాన్ మహల్ ప్రాంతంలో మైనారిటీ నాయకులు మహమ్మద్ లైక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ బి.ఆర్ .ఎస్. పార్టీ ఎం.పి. అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ, యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రామేశ్వర్ గౌడ్, మైనారిటీ నాయకులు కరీం, పాషా ఖాద్రి, ఖదీర్, గౌస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# కారు దిగి హస్తం గూటికి

## చేరిన మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



**మొదటి పేజీ తరువాయి :**రాజేశ్వరీ చౌదరీ, వెంగయ్య చౌదరీ, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఆవుల జగదీష్ యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగ మల్లేష్, సురేందర్, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ నేత మన నరేంద్ర మోడీ

**మొదటి పేజీ తరువాయి :**కాపాడడానికి నరేంద్రమోదీ కుటుంబాన్ని కూడా వదులుకొని పని చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిందని ఆయన తెలిపారు. ఖజానాలో డబ్బులు లేవంటున్న కాంగ్రెస్ నాయకులు.. ఎవరిని మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలను ముందుకు తీసుకొచ్చారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రాన్ని నడిపిన, నడిపిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆ విషయం ప్రజలకు తెలియకుండా మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమతమ గ్రామాల్లోని మౌలిక వసతుల సమస్యలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృా ఎష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటినీ సావధానంగా విన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. తాను ఎంపీగా గెలవగానే పనులను ప్రారంభిస్తానని మాటిచ్చారు. ప్రజా ఆశిర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవీరెడ్డి, నాయకులు భద్రేశ్వర్, లలిత, అమర్ నాథ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సూర్యకాంత్, పాండు, శ్రీను, కాశీ, ప్రభునాథ్, తులసీ, జనార్దన్, అరవింద్ పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**మొదటి పేజీ తరువాయి :**ఎన్నోవేల కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు. శాంతిభద్రతలు విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృాఎద్ధి చేశారని అన్నారు. అంతేకాకుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇందుకు నిదర్శనమే ఫతేనగర్ లో నిర్మించిన ఎస్టిపి ప్లాంటును చూస్తే అభివృా ఎద్ధికి ఆ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత కృాఎషి చేశారో అర్థం అవుతుందని అన్నారు. చేసిన అభివృాఎద్ధికి మనం ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలువునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్.. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

సూర్య

శుక్రవారం 5
ఏప్రిల్ 2024

# మెదక్ ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం..!

- కె.సి.ఆర్ జిల్లా,ట్రబుల్ షూటర్ ఇద్దరికీ సరైన సమాధానం ఇస్తాం..!
- మెదక్ ఎంపీ స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి కీ కానుకగా ఇస్తాం..!
- దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ఉద్ఘాటన..!



★

పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ : మెదక్ ఖిల్లా పై ఈసారి ఎగరబోయేది కాంగ్రెస్ జెండా అని దేవాదాయ శాఖ మంత్రి మెదక్ ఇన్చార్జ్ కొండ సురేఖ ఉద్ఘాటించారు.బుధవారం ముఖ్యమంత్రితో సమావేశం నిర్వహించిన అనంతరం మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి నియోజకవర్గ ఇన్చార్జిలు,కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాల కే.సీ.ఆర్ పాలన మొత్తం అవినీతిమయమేనని ఆమె విరుచుకుపడ్డారు. కొండగట్టు బస్సు ప్రమాద బాధితులను ఒక్కసారి పరామర్శించని కే.సీ.ఆర్ కుటుంబం నేడు రైతుల గురించి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు.ట్రబుల్ షూటర్ కు గట్టి గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా ఆమె అన్నారు.కే.టీ.ఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఫోన్ ట్రాపింగ్ మెడకు బిగుసుకుంటున్నది అన్న దిగులులో ఆయన ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ కు కొండంత బలం కార్యకర్తలేనని ఈ సందర్భంగా అన్నారు.ప్రతి నియోజకవర్గంలో నేటి నుండి ఎన్నికలు ముగిసే నీల మధు ముదిరాజ్ గెలిచే వరకు ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ముందుకు సాగి మధును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో కాటా శ్రీనివాస్,నీలం మధు మధ్య ఏ విషయం ఉన్న ప్రస్తుతం అన్ని పక్కన పెట్టి చేయి,చేయి కలిపి విజయ తీరాల వరకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.కే.సీ.ఆర్ కూతురు జైలుకు వెళ్లేసరికి ఆయనకు వేదాంతం గుర్తొస్తుందని ఎద్దేవా చేశారు.పది



సంవత్సరాల పాలన ఫామ్ హౌస్ కే పరిమితమైందని. మొన్న జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ ఓడిపోయేసరికి నిద్రలేచిన కే.సీ.ఆర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రజల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్పారని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో ఎం.పీ అభ్యర్థులను బా.రా.స నేతలు గెలిపించుకొని బి.జె.పికి అమ్ముడుపోయే ఆలోచనలో ఉన్నారని ఆమె విమర్శించారు. ఎం.పీలను బి.జెపి వారికి ధారతత్వం చేసి వారిపై జరుగుతున్న విచారణలనుండీ తప్పించుకోవాలని కపటనాటకాలకు తెర లేపారని అన్నారు.కేసీఆర్ వీ కేవలం స్వార్థ రాజకీయాలు అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ



న్యాల్కల్, మేజర్ న్యూస్ : న్యాల్కల్ ఎంపీపీ అంజమ్మ బీ ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ మంత్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ అంజమ్మను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వద్దకు తీసుకెళ్లి ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు. మంత్రి ఆమెకు పార్టీ ఖండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు వాగ్దానాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా ఎంపీపీ అంజమ్మ ప్రకటించారు. న్యాల్కల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు ముఖ్య నేతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీపీ అంజమ్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, అశోక్, రంజిత్, బలరామ్ రెడ్డి , వెంకట్ రెడ్డి,సునీల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

తూప్రాన్ మేజర్ న్యూస్ : అప్పుల భరించలేక ఓ వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. అయితే అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని వెంటనే కుటుంబ సభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం చనిపోయినట్లు తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన బట్టి కాడి రాజాగౌడ్(36) అనే వ్యక్తి గ్రామంలో వాటర్ ప్లాంట్ లో వర్కర్ గా పని చేస్తున్నాడు. ఇంటి నిర్మాణం కోసం చేసిన మూడు లక్షల రూపాయల అప్పు ను తీర్చలేక అప్పుల బాధతో మనస్థాపానికి గురైన రాజాగౌడ్ మంగళవారం మల్కాపూర్ బేగంపేట గ్రామాల మధ్యన నీలగిరి చెట్టు వద్ద గడ్డి మందు సేవించి స్పృహ తప్పి పడిపోయాడు ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం

**–బిజీ వెంకటాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్**



జగదేవపూర్,మేజర్ న్యూస్ : జరగబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం అని బిజీ వెంకటాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ అరిగె శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం రోజున మాట్లాడుతూ..జరగబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా యువ నాయకుడు నీలం మధు భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. బీజేపీ పార్టీని తెలంగాణా ప్రజలు నమ్మేస్థితిలో లేరని అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థిని ప్రజలు వారి ఓటుతో వారికి బుద్ధి చెబుతారన్నారు .అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు దశల వారీగా అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని రాబోయే ఎన్నికల్లో 16 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుంది అని, మెదక్ నుండి నీలం మధు ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



మేజర్ న్యూస్ పుల్కల్; ఉమ్మడి పుల్కల్ మండల కేంద్రం కాంగ్రెస్ 12వ మాజీ వార్డు మెంబర్ మంగలి రమేష్ తమ్ముడు మహేష్ సౌజన్య ల వివాహం చౌటకూర్ మండల్ సారేపల్లి పి.పి.అర్ గార్డెన్ లో జరిగినది ఈ శుభకార్యానికి హాజరైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. వధూవరులను ఆశీర్వదించి దీవించారు పెళ్లికి హాజరైన వివిధ గ్రామాల ప్రజలు ఆయనతో సెల్ఫీ దిగుతూ ఆనందపడ్డారు ఈకార్యక్రమంలో.పుల్కల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నె విట్టల్, బోయినిశ్రీనివాస్, చెక్రియల్ మాజీ సర్పంచ్ అందోల్ కృష్ణ, బెస్త పండరి, సాలె దుర్గయ్య. మంగలి నరసింహులు పాల్గొన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయకుండా మెమో జారీ చేయడం సిగ్గుచేటు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదోతరగతి విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు చంద్ర భానుపై చర్యలు తీసుకోవాలని గతం లో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనోజ్ చౌదరి కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఐన కూడా విద్యాశాఖ అధికారులు తుతూ మాత్రం గా షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దూలుపుకోవడం అంటే ప్రత్యక్షం గా ఉపాధ్యాయుడు ని కాపాడడం మే అని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్అన్నారు .గురువారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రభుత్వ టీచర్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో కూడా నంగునూర్ పాఠశాల జరిగిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు.విద్యార్థినిల పట్ల ఉపాధ్యాయులు ఆసభ్యకరంగా ప్రవర్తించిన కూడా జిల్లా విద్యాశాఖ అధికారులూకు కండ్లు మూసుకుపోయి చూస్తున్నారా, కాసులకు అమ్ముడుపోయారా అని అన్నారు . వెంటనే చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.జిల్లా పోలీస్ కమిషనర్ కూడా సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలనీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమూదాల రంజిత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కొండంసంజీవ్ కుమార్ కొండపాక మండల అజయ్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు

# రఘున్న గెలుపు ఖాయం

- బిజేపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు..... వడ్లూరి నారాయణ రెడ్డి
- మళ్లీ కేంద్రంలో బిజేపి అధికారంలోకి వస్తుంది.....
- మోడీ పాలనను ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయి....
- రఘున్న గెలుపు కోసం పార్టీ కార్యకర్తలనీ సైనికుల్లా పని చేస్తాం.....
- చెప్పింది చేయడమే బిజేపి సిద్దాంతం.



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజేపి అభ్యర్థి మాదవనేని రఘునందన్ రావు గెలుపు ఖాయమని బిజేపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు వడ్లూరి నారాయణ రెడ్డి గురువారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ధీమా వ్యక్తంచేశారు.దేశం అభివృద్ధి కోసం మోడీ చేసిన పనుల వల్లే దేశ ప్రజలు బిజేపి పార్టీకి బ్రహ్మరథం [illegible] ని అన్నారు.నిస్వార్థంగా ప్రజాసేవ చేసే పార్టీ బిజేపి అని అన్నారు. మోడీ కి వస్తున్న ప్రజాదరణ చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక అనవసరపు రాద్దాంతాలు చేస్తున్నాయని మండి పడ్డారు. మోడీ తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ప్రపంచ దేశాలు మోడీ పాలనను హర్షిస్తున్నాయని అన్నారు.మద్యానికి, డబ్బుకు ఆశపడి అమ్ముడు పోకుండా ప్రజల కోసం పనిచేసే అభ్యర్థి నీ చూసి ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బిజేపి అభ్యర్థి రఘున్న గెలుపు కోసం ప్రతీ కార్య కర్త సైనికుల్లా పని చేస్తామని అన్నారు.దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే గా పనిచేసి ప్రజల మన్ననలను పొందిన రఘున్న అంటే ఎవరూ తెలియని వారు లేరని అన్నారు.అధికార పార్టీ నీ తనదైన శైలిలో అసెంబ్లీ లో నిలదీసి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉన్న నాయకుడని అన్నారు.మోడీ కి వస్తున్న ప్రజాదరణ కు రఘున్న నాయకత్వ లక్షణాలు తోడై భారీ మెజార్టీ తో రఘునందన్ రావు విజయం సాధిస్తాడని అన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**పటాన్ చెరు మండలం ,పాటి గ్రామ పంచాయతీ కార్యాలయం,, ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; వేసవిలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి తదితకుండా చర్యల తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం జిల్లాలోని పటాన్చెరువు మండలం పాటి గ్రామపంచాయతీ కార్యాలయం ను, ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అమె అకస్మిక తనిఖీ చేశారు.ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని , గ్రామంలో మిషన్ భగీరథ కనెక్షన్లు త్రాగునీటి సమస్యల ను అధికారులను అడిగి తెలుసుకున్నారు . త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,5 సింగల్ ఫేస్‌ప,డు,3 ఫేస్ మోటర్లు ఉన్నాయని , 12 బోర్వెల్స్ రన్నింగ్ లోవున్నాయని అధికారులు కలెక్టర్ కి తెలియజేసారు. 08455276155 ఫోన్ నెంబర్ ను డ్రింకింగ్ వాటర్ కంట్రోల్ రూమ్ నెంబర్ అందరికి తెలిసేలా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణతో త్రాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేసేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేసేందుకు సన్నద్ధం కావాలని అన్నారు.

గ్రామంలో వడదెబ్బపై విస్తృత ప్రచారం చేయాలి , ఎవరైనా వడదెబ్బకి గురైతే వెంటనే వారిని అత్యవసరమైతే ప్రభుత్వ అసుపత్రికి తరలించాలి.పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , గ్రామాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలనీ అన్నారు . 05–లోపు పిల్లలు , 60 సంవత్స పెద్దలు , వృద్దులు , ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అన్నారు.ఉపాధి హామీ కూలీలు 12 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలి వాటర్ ఎక్కువగా తీసుకోవాలి , ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ:

ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ చేసారు . ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వేసవి వడదెబ్బకు సంబంధించిన మందుల కొరత లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు . వేసవి లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నంతన వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్ , ఏఈఓ శ్రీనివాస్ , ఎంపిడిఓ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జ

# యువకునిపై అత్యాయత్నం

కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక గ్రామానికి చెందిన చందు అనే యువకుడు పై అదే గ్రామానికి చెందిన ఇద్దరు కత్తులతో దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించారని కుకునూరు పల్లి ఎస్సై శ్రీనివాసులు తెలిపారు చందు రోజు మాదిరిగా ఉదయం 8:30 గంటలకు కాళ్ల కృ త్యాలు నిమిత్తము ఊరు దగ్గరలోని చెరువు లో కి వెళ్ళగా అదే గ్రామానికి చెందిన రేపాక నవీన్ సంతోష్ లు అనే ఇద్దరు వ్యక్తులు రేపాక చెందుపై కత్తులతో దాడి చేసినట్లు తెలిపారు చందు నవీన్ వదినతో మాట్లాడుతున్నాడని అనుమానంతో అతనిపై దాడి చేసినట్లు వారు తెలిపారు రక్తం మడుగులో పడి ఉన్న చందు తన సోదరులు నరేందర్ కు విషయం తెలవడంతో వెంటనే చెరువు వద్దకు వెళ్లి చూడడంతో రక్తములో పడి ఉన్నాడని అతడికి వెంటనే చికిత్స నిమిత్తము సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు నవీన్ సంతోష్ పాత కక్షలతోనే అతనిపై దాడికి పాల్పడ్డారని తెలిపారు నరేందర్ ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాసులు అత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు నిందితులు ఇద్దరు పరార్ లో ఉన్నారని తెలిపారు



# రసాయన పరిశ్రమల్లో ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించాలి

**బి.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ ప్రదీప్ కుమార్.**

పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; ఇక్కడ ఉన్న రసాయన పరిశ్రమల్లో యాజమాన్యాలు తీసుకుంటున్న రక్షణ చర్యలపై ఆకస్మిక తనిఖీలు చేసి విశ్లేషించాల్సిన అవసరం ఎంతో ఉందని బి.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.ప్రదీప్ కుమార్ అన్నారు.సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం లో ఉన్న ఎస్, బి,ఆర్గానిక్స్ పరిశ్రమ ప్రమాద సంఘటన స్థలాన్ని ఆయన జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి మోహన్ రెడ్డిల తో కలిసి గురువారం ప్రమాదం జరిగిన పరిశ్రమను సందర్శించారు.మృతుల కుటుంబాలను పరామర్శించే భారతీయ మజ్దూర్ సంఘ్ మృతుల కుటుంబాలకు అండగా ఉంటాదని తగిన సహాయం చేస్తామని కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో వరుసగా రసాయన పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని అమాయకపు కార్మికులు బలవుతున్నారన్నారు. గత నెలలో హత్నూరు మండలంలో కోలెంట్ పరిశ్రమ ఇప్పుడు ఎస్బిఐ ఆర్గానిక్ లో ప్రమాదాల సంభవించి పదుల సంఖ్యలో కార్మికులు చనిపోవడం చాలా దురదృష్టకరము అన్నారు. రసాయన పరిశ్రమలో అనుమతులు లేకుండా ప్రమాదకరమైన ఉత్పత్తులను తయారు చేస్తూ నాణ్యతలేని రియాక్టర్లు,బైలర్ లతో నైపుణ్యంలేని కార్మికులను తీసుకుని పనులు చేయించుకుంటున్నారన్నారు.జిల్లాలో గత రెండేళ్లుగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి అని అన్నారు.ప్రమాదాల్లో సుమారుగా 100 మంది నిరుపేద కార్మికులు మృతి చెందారు మృతుల కుటుంబాలకు అందిన పరిహారం అంతంత మాత్రమే, ప్రమాదకరమైన రసాయనాలు తయారు చేసేటప్పుడు అనుభవజ్ఞులైన కార్మికులు అధికారులు కలిసి చేయవలసిన పనులను కేవలం కాంట్రాక్టు కార్మికులతో నడిపిస్తూ ప్రమాదాల్లో కొనితెచ్చుకుంటున్నారు. పరిశ్రమంలో తనిఖీలు మాత్రం తూతూ మంత్రంగా సాగుతున్నాయి. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము ఫ్యాక్టరీ ఆఫీస్ ఇన్స్పెక్టర్, కార్మిక శాఖ, అగ్నిమాపక , డ్రగ్స్ ఇన్స్పెక్టర్, అధికారులు మరియు జాతీయ కార్మిక సంఘాలతో ఉన్నత స్థాయి కమిటీ వేసి పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకొని కార్మికులను రక్షించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ కోరుతుంది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని యాజమాన్యం నుండి కోటి రూపాయల చొప్పున నష్ట పరివారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వివాహాలు నారాయణఖేడ్ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లలో జరిగిన ఆ వివాహ కార్యక్రమాలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి



శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి వారి వెంట మండలలా జెడ్పిటిసిలు నరసింహారెడ్డి రాఘవరెడ్డి ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గంగారం వైస్ ఎంపీపీ మాధవరావు బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని చికుర్తి గ్రామనికి చెందిన శేనిగేపల్లి సంజీవ రెడ్డి కుమారుని వివాహం గురువారం ఉండగా ఆ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ళ సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో యువ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల.లోకేష్ రెడ్డి బంధుమిత్రులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9281103685
- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ( రెవెన్యూ)



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని రైతాంగానికి తెలియజేయునది ఏమనగా జిల్లాలోని వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెదక్ జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 410 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం అయినది. ఐకేపీ గ్రామ సంఘాల ద్వారా 108, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 279, డిసిఎంఎస్ ద్వారా 13 మరియు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా 10 మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ద్వారా ప్రతీ రైతు పండించే వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయటానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశాం, రెండు నుండి మూడు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంటాయి. రైతుల వరి ధాన్యాన్ని ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర పొందాలని జిల్లా యంత్రాంగం తరుపున విజ్ఞప్తి చేయటం అయినది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూర్పార పట్టే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచటం అయినది దీనిని రైతులు సద్వినియోగం చేసుకోగలరు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్ మరియు అన్ని వసతులు ఏర్పాట్లు పూర్తి చేశాము.కావున రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ దళారులను, మధ్యవర్తులని నమ్మి మోసపోవద్దని తెలియజేస్తూ కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలియజేయటం అయినది. జిల్లాలో రైతుల మరియు కొనుగోలు కేంద్రాల వారి సమస్యల పరిష్కారం కోసం మెదక్ జిల్లా కలెక్టరేట్ నందు కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం అయినది.కంట్రోల్ రూం నెంబర్:9281103685 ఈ అవకాశాన్ని జిల్లా రైతులు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వినియోగించుకొని మీ సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందగలరని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు (రెవెన్యూ) గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- పోలింగ్ సిబ్బంది కి పక్కా గా శిక్షణ అందించాలి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి ఓ ,
- ఏ పి ఓ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్








మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పరిస్థితి రాహుల్ రాజ్ అన్నారు.గురువారం మెదక్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు పి ఓ ,ఏ పి ఓ ప్రిసైడింగ్ (పి. ఓ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ)లకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి కొనసాగుతున్న శిక్షణ విధానాన్ని పరిశీలించారు. ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఇట్టి శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందు ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలి సారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా నేర్చుకోవాలని, ఎన్నికల శిక్షణ లో భాగంగా తొలి విడత శిక్షణ ఇప్పటికే అందజేయడం జరిగిందని, మొదటి దఫా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ఎన్నిక నిర్వహణ విధానం లో భాగం గా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వి.వి.ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరిగిందని, శిక్షణ పొందు అధికారులు అట్టి ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సి సి కెమెరా లు అమర్చడం జరిగిందని, సూచించారు.మొదటి విడత శిక్షణ లో భాగం గా 488 మంది పి. ఓ లు, ఏ.పి. ఓ.లు శిక్షణ పొందినట్లు అధికారులు వెల్లడిస్తు రెండో విడత శిక్షణ ఈనెల 06 తేదీన శిక్షణ కొనగసున్నట్లు తెలిపారు.ఇట్టి శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో తూప్రాన్ జై చంద్రారెడ్డి, తాసిల్దార్లు మెదక్ శ్రీనివాస్ , పాపన్నపేట లక్ష్మణ్ బాబు, హవేలీ ఘనపూర్ నారాయణ , రామాయంపేట రజని , నిజాంపేట్ సురేష్ మాస్టర్ ట్రైనర్స్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన:

## జిల్లా కలెక్టర్. ఎం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని గజ్వేల్ లో పోలీస్ స్టేషన్ ప్రక్కన గల బిల్డింగ్ లో తెలంగాణ ప్రభుత్వం - షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1,2,3,4 తదితర పోటి పరీక్షలకు మూడు నెలల ఫౌండేషన్ కోర్సులు ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత తో కలిసి గురువారం రోజున జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ప్రారంభించారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీకాంత్ స్టడీ సర్కిల్ లో గూర్చి పూర్తి వివరాలు కలెక్టర్కు వివరించారు. దాదాపు ఉమ్మడి జిల్లాలో 150 మందికి పైగా తదితర విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినారని తెలిపారు. శిక్షణ తీసుకునే అభ్యర్థులతో కలెక్టర్ కాసేపు మాట్లాడారు. అభ్యర్థులు రోజు వారిగా ఓకే సబ్జెక్ట్ కాకుండా సెషన్ వైస్ సబ్జెక్ట్ తరగతులు నడిచేలా చూడాలని , స్టడి మెటీరియల్ ముందుగానే ఇస్తే చదువుకోడానికి సులభంగా ఉంటుందని కలెక్టర్ ని కోరాగా. సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ తన యొక్క సివిల్స్ పరీక్షల అనుభవాలను గుర్తుచేసుకుంటు కొన్నీ సూచనలు చేశారు. పోటి పరీక్షలు అనగానే అత్యంత ముఖ్యమైనది సెలబస్, సెలక్టెడ్ పుస్తకాలు తప్పనిసరని అన్నారు.పరీక్ష అనేదీ ఎప్పుడు సులభంగా ఉండాలి అని అనుకోకూడదని ,ఎంత కఠినమైన పరీక్షనైనా రాయగలిగేలా ప్రిపేర్ కావాలన్నారు. పుస్తకాలే లోకంగా భావించాలని, పరీక్షలో ఉన్న సబ్జెక్ట్ సెలబస్ ని పూర్తి చేసి రివిజన్ చెస్తునే ఉండాలని సూచించారు. మార్కెట్లో దోరికే టెస్ట్ సిరీస్ లు ఎక్కథ ఎలాంటి ప్రాక్టీస్ పేపర్ ను వదలకుండా రాయాలని, పోటి పరిక్షలంటే అనేక రకాల సబ్జెక్టు ఉంటాయు కాని తప్పనిసరిగా ప్రతి సబ్జెక్ట్ పై అవగాహన మాత్రం కలిగి ఉండాలన్నారు. చదువునుండి దూరం చేసే ఎలాంటి అవరోధాల జోలికి పోవద్దనీ, సోషల్ మీడియా ను పుర్తిగా దూరం పెట్టాలన్నారు. చదువు తప్ప వేరె ద్యాసా ఊండకుడదని,మెంటల్లీ స్ట్రాంగ్ గా ఉండాలని, ఇంటి దగ్గర పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో భవిష్యత్ ని దూరం చేసుకోవద్దన్నారు. ఈ మూడునెలల ప్రాపర్ టైం టెబుల్ తయారి చేసుకుని ఓక్క నిమిషం వృదా అయినా మన లక్ష్యం కోల్పోతామనే భయం ఉండాలన్నారు. ఎన్ని గంటలు చదివినా నిద్ర 7-8 గంటలు తప్పనిసరని, చదువు పాజిబుల్ డైరెక్షన్ లో ఉండాలని తెలిపారు. పోటి పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వాళ్లు అన్ని నదుపాయాలు కావాలి అని ఆలోచించరు, ఉన్న వనరులను, టైం ని వాడుకుంటు గట్టిగా కోడదాం అని మనల్ని మనం ఎప్పటికప్పుడు సెల్ఫ్ మోటివెట్ చేసుకోవాలన్నారు. ఎదో మొక్కు బడిగా చుద్దాం, ఒక సారి ట్రై చెద్దాం అని చులకనగా పరిక్షలకి ప్రిపేర్ కావద్దన్నారు. దృడ సంకల్పంతో 100% జాబ్ సాధించాలని బలంగా కోరుకుంటు అందరికీ అల్ ద బెస్ట్ తెలిపారు.



# ఉస్మాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బుధవారం రాత్రి సదాశివపేట పట్టణ గంజి వెనుక ఉమ్మద్ ఫరూక్ మసీద్ వద్ద మైనార్టీ నాయకుడు ఉస్మాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకుడు ఉస్మాన్ మాట్లాడుతూ హిందూ ముస్లింలు సోదర భావంతో ఉంటూ ఒకరికొకరు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న నవీన్ యాదవ్, కాంగ్రెస్ లీడర్ ముర్తుజ పైల్వాన్ రాజేంద్రనగర్, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, రాంరెడ్డి, పట్నం సుభాష్, రాయిపాడు రమేష్, ఆశి రెడ్డి, చోటు బాయ్, సజ్జి, సాగర్, ఉస్మాన్ , చిరు, హుసేందాదా తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ డెలివరీ సెంటర్‌ను ప్రారంభించిన పిఎస్ఆర్ టెక్ హబ్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : సాంకేతిక ఆవిష్కరణలలో మార్గదర్శక శక్తి అయిన పి ఎస్ ఆర్ టెక్ హబ్, భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో నూతన ఆవిష్కరణల కేంద్రంగా ఉన్న సైబర్ గేట్వే వద్ద ఉన్న తన అత్యాధునిక గ్లోబల్ డెలివరీ సెంటర్ను తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు వాణిజ్య , మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు గ్లోబల్ టెక్నాలజీ సొల్యూషన్స్లో శ్రేష్ఠతను వునర్నిర్వచించటానికి పిఎస్ఆర్ టెక్ హబ్ గణనీయమైన వురోగతిని సూచిస్తుంది. ఆవిష్కరణలకు కేంద్రంగా వ్యూహాత్మకంగా ఉంచబడిన, గ్లోబల్ డెలివరీ సెంటర్ ఆవిష్కరణ, సహకారం మరియు భవిష్యత్ సాంకేతిక పరాక్రమం యొక్క ఒక వెలుగురేఖగా ఉద్భవించగలదని హామీ ఇచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఖాతాదారులకు సరిపోలని ఉత్పత్తులు, పరిష్కారాలు మరియు సేవలను అందించడంలో అచంచలమైన నిబద్ధతతో, కేంద్రం ఆవిష్కరణలను ప్రోత్సహించే మరియు పరివర్తనాత్మక ఫలితాలను నడిపించే డైనమిక్ వాతావరణాన్ని సూచిస్తుంది. వుల్లూరి శ్రీ రంగారావు (పరిశ్రమలో పిఎస్ఆర్ అని పిలుస్తారు), పిఎస్ఆర్ టెక్ హబ్ యొక్క ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, పిఎస్ఆర్ టెక్ హబ్లో, సాధ్యమయ్యే వాటి సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి మేము అంకితభావంతో ఉన్నాము అని తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఎస్ఆర్ టెక్ హబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ (ధర్మ రాజు చక్రవరం) మాట్లాడుతూ టెక్ పరిశ్రమలో, మా గ్లోబల్ డెలివరీ సెంటర్ ప్రారంభం మా ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది, ఇది కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్లకు వినూత్న పరిష్కారాల పంపిణీని వేగవంతం చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. తాజా సాంకేతిక వురోగతులతో మరియు ప్రవీణులైన నివుణుల బృందంతో పనిచేసే పిఎస్ఆర్ టెక్ హబ్ గ్లోబల్ డెలివరీ సెంటర్, సాంకేతిక ఆవిష్కరణలు మరియు క్లయింట్ సంతృప్తి యొక్క ప్రమాణాలను మరింత పెంచుతూ, సమగ్రమైన సేవలను అందించడానికి సిద్ధంగా ఉంది. అత్యుత్తమ అభిరుచి మరియు క్లయింట్ విజయానికి నిబద్ధతతో నడుపబడుతోంది. 2016లో మైక్రో సేల్స్ స్టార్టప్గా ప్రారంభించినప్పటి నుండి, పిఎస్ఆర్ గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా 220+ ఉద్యోగులు మరియు 8 స్థానాలతో పిఎస్ఆర్ టెక్ హబ్ గా అభివృద్ధి చెందింది. అని అన్నారు

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

- చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహిద్దాం
- సామాజిక బాధ్యత నెరవేర్చుకుందాం
- సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ టీడీపి అధ్యక్షులు గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందని సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీడీపి అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. మండుటెండల్లో వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని వేసవిలో వాటి ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ బస్టాప్‌లో గంగరాజు వెంకట చలపతిరావు జ్ఞాపకార్థం గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు డైరెక్టర్ కృష్ణాదిశేషు, పి.వి. చౌదరి, పాండు నేత, హస్తినాపురం టీడీపి అధ్యక్షుడు గిరియాదవ్, పద్మక్క, శేఖర్ నేత, జీఎమ్ రాజు, మధు, గిరి, నరేష్ నేత, సైదులు, శ్రీను, ప్రవీణ్, సంతు, మల్లేష్ తదితరులు హాజరయ్యారు. గత 18 సంవత్సరాలుగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వేసవిలో చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్న గద్దె విజయ్‌నేత సేవలు హర్షణీయమని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజ హితం కోరుతు తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్‌నేత ను యువత ఆదర్శంగా తీసుకొని తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా తాను ప్రతి వేసవిలో చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్నానని, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుతో పాటు కాలనీలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, రక్త దాన కార్యక్ర మాలు నిర్వహించడం, కాలనీల పరిశుభ్రతలో కీలక పాత్ర వహించే పారిశుద్య కార్మికులు, పేదలకు తన వంతుగా దుప్పట్లు, చీరలు పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నాన ని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని విజయ్‌నేత పేర్కొన్నారు.

# దక్షిణాసియాలో వృద్ధే లక్ష్యంగా క్వాలిటీ కేర్ గ్రూప్ ఛైర్మన్

## నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ హరి ప్రసాద్ నియామకం

### - మేనేజింగ్ డైరెక్టర్‌గా వరుణ్ ఖన్నా

హైదరాబాద్, ఏప్రిల్ 4, 2024: భారతదేశంలో అతిపెద్ద కేంద్రీకృతమైన ఆరోగ్య సంరక్షణ ప్రధాత క్వాలిటీ కేర్.. మార్క్యూ గ్లోబల్ ఇన్వెస్టర్లు బ్లాక్‌స్టోన్, టీపీజీ మద్దతుతో దక్షిణాసియాలో వృద్ధే లక్ష్యంగా క్వాలిటీ కేర్ గ్రూప్ ఛైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ హరి ప్రసాద్,మేనేజింగ్ డైరెక్టర్‌గా వరుణ్ ఖన్నా నియమితులయ్యారు. డాక్టర్ హరి ప్రసాద్ కు ముప్పై సంవత్సరాల అనుభవం ఉంది. ఇటీవల అపోలో గ్రూప్ హాస్పిటల్స్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. అపోలో హాస్పిటల్స్ 1,200 పడకల నుంచి 10,000 పడకల స్థాయికి ఎదగడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కూడా పని చేస్తున్నారు. రాయల్ కాలేజ్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, యూకే, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఆయన్ను ఫెలోషిప్‌తో సత్కరించింది. ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయం గ్లోబల్ ఎండీ ప్రోగ్రామ్‌కు క్యాంపస్ డీన్‌గా కూడా ఉన్నారు. ఆసియాలో మొట్టమొదటి ఆరోగ్య నగరమైన హైదరాబాద్‌లో అపోలో హెల్త్ సిటీని స్థాపించడంలో ఆయన సహాయం చేశారు. తన విస్తారమైన వైద్య నైపుణ్యాన్ని, తిరుగులేని దృష్టిని, వైద్య విజ్ఞాన రంగంలో నేర్చుకున్న విషయాలను సంస్థకు తీసుకువస్తున్నారు. వరుణ్ ఖన్నాకు హెల్త్‌కేర్ రంగంలో పద్నాలుగు సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఇటీవల ఇండోనేషియాలోని సిలోమ్ హాస్పిటల్స్ గ్రూప్‌లో హెల్త్‌కేర్ బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు (2 బిలియన్ల మార్కెట్ క్యాప్ హాస్పిటల్ చైన్) అక్కడ ఆయన 30మిలియన్ల నుంచి ఈబీఐటీడీఏని పెంచారు. 130ఎం, సహ్యాద్రి హాస్పిటల్స్, ఇండియాలో ఛైర్మన్ కూడా. భారతదేశం, దక్షిణాసియా, ఏషియన్ అంతటా పరిణతి చెందిన బహుళజాతి మెడ్-టెక్ కంపెనీలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలను అభివృద్ధి చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. అదనంగా ఏఎంసీహెచ్ఏఎం నేషనల్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్‌గా, అడ్వామెడ్ ఇండియా వర్కింగ్ గ్రూప్, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా, ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీకి కో-ఛైర్‌గా, నాట్ హెల్త్ కార్యదర్శి, కోశాధికారిగా పనిచేశారు. క్వాలిటీ కేర్‌లోని మూడు హాస్పిటల్‌లో 4,500 పైగా పడకలు కలవు. అందులో కిమ్స్ హెల్త్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గా డాక్టర్ ఎంఐ సహదుల్లా, కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్దీప్ సింగ్, ఎవర్‌కేర్ బంగ్లాదేశ్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రత్నదీప్ చస్కర్ నేతృత్వంలో నడుస్తున్నాయి.



# 6 న రాజధాని పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో రాజధాని పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ప్రేరణ మహోత్సవ్ 2 కే 2 ఫోర్ పాపారాయుడు నగర్ లోని అశోక గార్డెన్స్ లో ఈనెల 6 న శనివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఛైర్మన్, కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జబర్దస్త్ ఫేమ్ కమెడియన్ రాజమౌళి, సోషల్ మీడియా (ఎస్.ఎస్. కపుల్స్ ఇన్ఫ్లుయెన్సర్స్) సంధ్య శ్రీకాంత్ దంపతులు హాజరవుతారని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

# బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుమార్ యాదవ్ నియామకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నియమింపబడిన కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. బండి సంజయ్ కుమార్ కూడా కుమార్ యాదవ్ కు అభినందనలు తెలిపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలుపారని కుమార్ యాదవ్ అన్నారు. అలాగే రాష్ట్ర కమిటీలో అవకాశం దొరికినందుకు సంతోషమని ఇచ్చిన బాధ్యతను గొప్ప అవకాశం గా భావించి పార్టీ పటిష్టత కోసం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థుల గెలువు కోసం కృషి చేస్తానని అన్నారు. అలాగే అందరి సహకారంతో ముందుకు సాగడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు....

# క్లాసిక్ మిసెస్ ఇండియా విజేతగా రత్నా మెహ్రా



హైదరాబాద్ మేజర్ న్యూస్ : రెండు రోజుల క్రితం గుర్గావ్లో జరిగిన క్లాసిక్ మిసెస్ ఇండియా 2024 పోటీలో హైదరాబాద్కు చెందిన రత్నా మెహ్రా క్లాసిక్ మిసెస్ ఇండియా 2024 టైటిల్ విజేతగా నిలిచారు. గెలిచిన సందర్భముగా మనికొండ ల్యాంకో హిల్స్ లోని ల్యాంకో హంగింగ్ గార్డెన్స్ క్లబ్ హౌస్ లో మీడియా తో సమావేశం అయ్యారు, ఈ సమావేశం లో ముఖ్య అతిథులు గా మిస్సెస్ ఇండియా తెలంగాణ రీజనల్ డైరెక్టర్ మిస్సెస్ మమత త్రివేది పాల్గొన్నారు. ఈ సందర్భముగా రత్న మెహ్రా కాంపిటీషన్ గురించి వివరిస్తూ ఎన్నో ఇంటర్వ్యూలు, ఆడిషన్స్ తర్వాత ఫైనల్ రౌండ్కు 30 మంది మహిళలు పోటీలో నిలిచారు. టూరిజమ్, నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్, టాలెంట్ రౌండ్, రెట రౌండ్, క్లాసికల్ డ్యాన్స్ రౌండ్ వంటి రకరకాల విభాగాలలో రాణించి.. మిస్సెస్ ఇండియాగా నేను విజేతగా నిలిచాను . ఈ పోటీల గెలువు అంత సులభమేం కాదని, తన భర్త రూపేష్ కుమార్ బలభద్ర మరియు కుటుంబసభ్యుల తోడ్పాటు, స్నేహితుల సహకారంతోనే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క మహిళా ఎంతో పోటీని ఇచ్చారని ఆమె పేర్కొన్నారు. ఇక రత్నా మెహ్రా విషయానికి వస్తే హైదరాబాద్లో వుట్టి పెరిగి . సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ స్కూల్లో చదువుకున్నారు. ఐఐఎంలో కామర్స్లో గ్రాడ్యుయేట్ చేసిన ఆమె, అనంతరం ఎంసీఏ చేశారు. ప్యాషన్, అంకితభావం, సానుకూల దృక్పథం, కష్టపడే తత్వము నాయకత్వ లక్షణాలు తన బలాలుగా ఆమె చెబుతుంటారు. ఇద్దరు పిల్లల తల్లిగా ఆమె సాధించిన విజయం మరికొందరికి స్ఫూర్తిగా నిలుస్తోంది. బిజినెస్, కుటుంబం తనకు రెండు కళ్లుగా చెబుతున్నారు. అంతేకాకుండా తను 2023లో మిస్సెస్ ఇండియా తెలంగాణ రన్నరప్ గా కూడా నిలిచారు.

# ఇంజనీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఎంఐటీ ప్రొఫెసర్ నీలిమ,





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంజనీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలని, సంక్లిష్ట వ్యవస్థల్లోని వివిధ కారకాలు, పరస్పర చర్యలకు సమగ్ర పరిష్కారాలను అభివృాఎద్ధి చేయాలని మణిపాల్, ఎంఐటీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నీలియా బయ్యావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృాఎత్రిమ మేథ యుగంలో అంతర్ విభాగ పరిశోధన, హెచ్ పీసీ ' అనే అంశంపై గురువారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. కృాఎత్రిమ మేథ యుగంలో సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడంలో, ఆవిష్కరణలను నడపడంలో అంతర్ విభాగ సహకారం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ నీలిమ నొక్కి చెప్పారు. సమాజ అవసరాలు, వృాఎద్ధి పథాన్ని సంగ్రహించడం, అధిక పనితీరు గల కంప్యూటింగ్, నెల్లిక పరిగణనలు, సంఘంతో మమేకమవడం వంటి వాటిని ఆమె వివరించారు. తమ బంగారు భవిష్యత్తు కోసం కృాఎత్రిమ మేథ పనిభారం కోసం ప్రత్యేక హార్డ్ వేర్ నిర్మాణాలను అభివృాఎద్ధి చేయడంపై ఈసీఈ విద్యార్థులు దృాఎష్టి సారించాలని డాక్టర్ నీలిమ సూచించారు. పనితీరు, శక్తి సామర్థ్యాలను మెరుగుపరచడానికి టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు, న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్లు, స్పైకింగ్ న్యూరల్ నెట్ వర్కు ల వంటి కృాఎత్రిమ మేథ వేగం పెంచడం కోసం నూతనడిజైన్ లను అన్వేషించాలన్నారు. తక్కువ శక్తితో నడిచే కృాఎత్రిమ మేథ ప్రాసెసింగ్ యూనిట్లు, హెచ్ పీసీ కోసం అత్యంత వేగవంతమైన ఇంటర్ కనెక్టులు , కృాఎత్రిమ మేథ-హెచ్ పీసీ ల అనుసంధానం కోసం మెమురీ ఆర్కిటెక్చర్లు, కృాఎత్రిను మేథ ఆధారిత చిల్ల రూపకల్పనతో పాటు విశ్వసించదగ్గ భద్రతం గురించి నేర్చుకోవాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అతిథిని సత్కరించగా, ఈఈసీఈ విభాగాధిపతి. ప్రొఫెసర్ టి.మాధవి స్వాగతించారు. ప్రొఫెసర్ పి. త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# రూ. 11,65,000ల నగదు డబ్బును పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్,ఈస్ట్ జోన్ టీలు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా,సంతోష్ ధాబ ప్రాంతంలో లంగర్‌హౌజ్‌లోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఠాకూర్ సోహన్‌సింగ్ (38) వాహనాన్ని తనిఖీ చేయగా, అతనివద్దనుంచి లేక్కకురాని రూ.11,65,000ల నగదును లభించడంతో, అట్టి డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. డబ్బును తీసుకెళ్ళుతున్న వ్యక్తిని,నగదు డబ్బును విచారణ నిమిత్తం షాహినాయత్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో 4.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి 4.4 కిలోల గంజాయి,మూడు సెల్‌పోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలపారు. డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం.... అనిల్‌కుమార్(37),హరేంద్ర మోహన్ ఖాన్ (50),పర్వేజ్ ఖాన్ (37)లుకల్సి సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు అక్రమంగా గంజాయిని అధిక ధరకు తమకు తెలిసిన వ్యక్తులకు అమ్మేందుకు తగిన ప్రణాళికను రంచించారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో తమ పోలీసులు మాటువేసి,గంజాయిని అమ్మేందుకు వెళ్ళేతున్న ముగ్గురిని తమ పోలీసులు పట్టుకుని,వారివద్దనుంచి 4.4.కిలోల గంజాయితోపాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిని బోరబండ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.

# సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఖైతరాబాద్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం అందచేసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లా ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు. జిల్లా ఏర్పాటు విషయంలో తనవంతు మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని గతంలోనే ప్రకటించి నేడు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లిన దానం నాగేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్‌రాజ్ యాదవ్, సభ్యులు అశోక్, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, జగ్గయ్య తదితరులు ఉన్నారు.



# అగ్నితోరణం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః నేతల కప్పగంతులపై కవి ఆర్ద్ర స్పందన ...1ఃప్రజాస్వామ్యం సిగ్గుపడ్తుంది ..నేతల కండువాల మార్పు చూసి.. ప్రజాసేవ కోసమే పాపం అందరి ఆరాటం!.. కూడ బెట్టుకున్నవి రక్షించుకోవడం కోసమేనని జనాలు బాహటంగానే పెదవి విరుస్తు న్నారు!2ఃసంఘటి త,అసంఘటిత కార్మిక కర్షక ..ఉద్యోగ చిరుద్యోగుల దుఃఖాల్ని తుడిచేదెవరు?. .వారి జీవన విధ్వంసాన్ని ఆపేదెవరు?3ఃవిశ్వవ్యాప్తంగా వీస్తున్నవి యుద్ధోన్మాదగా లులు..క్షేత్రస్థాయిలో దేశాలు అభద్రత అంచుకు జారుకుంటున్నాయి..4ఈ సందిగ్ధ కూడలిలో మనుషులెటువైపు.. నేతలెటువైపు..5ః మనుషులంతా.. చేయిచేయి కలిపి మానవ హారమవ్వాలి..ఆలోచనల్ని కలబోసి చైతన్యమవ్వాలి. .అక్షరాల్ని రగిల్చి అగ్నితోరణమవ్వాలి...!!(రచన ః ఆర్ద్ర)

# 4వ ఫ్లాగ్‌షిప్ హెల్త్ ఆఫ్ నేషన్ రిపోర్ట్‌ని ఆవిష్కరించిన అపోలో

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అయిన అపోలో హాస్పిటల్స్ తన ఫ్లాగ్షిప్ వార్షిక నివేదిక హెల్త్ ఆఫ్ నేషన్ యొక్క తాజా ఎడిషన్ను ఆవిష్కరించింది. భారతదేశంలో క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, హృాఎదయ సంబంధ వ్యాధులు మరియు మానసిక ఆరోగ్య సమస్యల తో సహా నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల (ఎన్సిడి లు) పెరుగుదలపై నివేదిక వెలుగునిస్తుంది, ఇవన్నీ దేశం యొక్క మొత్తం ఆరోగ్యంపై గణనీయంగా ప్రభావం చూవుతాయి. గ్లోబల్ రేట్లతో పోల్చితే భారతదేశంలో క్యాన్సర్ సంభవం పెరుగుతు ండడం, భారతదేశాన్ని ప్రపంచ క్యాన్సర్ రాజధానిగా మార్చడం ముఖ్యంగా ఆందోళనకరం. ప్రీ-డయాబెటీస్, ప్రీ-హైపర్టెన్షన్ మరియు మానసిక ఆరోగ్య రుగ్మతలు వంటి పరిస్థితుల కారణంగా ఆరోగ్య సంరక్షణ భారం సంభావ్య పెరుగుదలను కూడా ఈ నివేదిక అంచనా వేసింది. రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్ల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, నివేదిక రక్తపోటు మరియు బాడీ మాస్ ఇండెక్స్ స్థాయిలను తగ్గించడంలో వారి పాత్రను నొక్కి చెబుతుంది, తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. భారతదేశంలో ఆరోగ్య తనిఖీల వ్యాప్తిని పెంచాల్సిన అవసరం కొనసాగుతున్నప్పటికీ, ప్రజలు మునుపటి కంటే నేడు మరింత సమగ్రమైన ఆరోగ్య తనిఖీలను ఎంచుకుంటున్నారు, ఇది ఒకరి ఆరోగ్యం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సానుకూల దశ అని అపోలో డేటా మరింత కనుగొంది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ వైస్ ఛైర్పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి మరియుప్రెసిడెంట్ , సీఈఓ డాక్టర్ మధు శశిధర్ లు మాట్లాడుతూ, మన దేశ అభివృాఎద్ధిలో ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను అతిగా చెప్పలేము. మా హెల్త్ ఆఫ్ నేషన్ రిపోర్ట్తో, నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల భారంపై దృాఎష్టిని మరియు అవగాహనను ఆకర్షించాలని మేము ఆశిస్తున్నాము మరియు మొత్తం ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థ మరియు దేశం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని మరియు మనం పోరాడగలిగేలా ఏకీకృాఎత దృాఎక్పథాన్ని కలిగి ఉండాలని గట్టిగా విశ్వసిస్తు్న్నాము. నిజమైన అర్థంలో ఎన్సిడి లు. క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు మరియు ఊబకాయం యొక్క పెరుగుతున్న అంటువ్యాధితో పోరాడటానికి, నిరోధించడానికి మరియు తిప్పికొట్టడానికి తక్షణ జోక్యాల యొక్క ముఖ్యమైన అవసరాన్ని మా పరిశోధనలు ప్రదర్శిస్తాయి. ప్రజలకు అవగాహన కల్పించడం మరియు వ్యక్తిగతీకరించిన నివారణ ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను రూపొందించాల్సిన అవసరం ఎన్నడూ లేనంతగా ఉంది. ఆరోగ్య మౌలిక సదుపాయాలలో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడం, నివారణ ఆరోగ్య సంరక్షణ చర్యలను ప్రోత్సహించడం మరియు ఆరోగ్య అసమానతలను పరిష్కరించడం ద్వారా, మన దేశం యొక్క పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేయగలమని మరియు సమగ్రమైన మరియు స్థిరమైన అభివృాఎద్ధికి మార్గం సుగమం చేయగలమని విశ్వసిస్తున్నాము .నాన్-కమ్యూని కేబుల్ వ్యాధులు గణనీయంగా పెరగడం, వ్యక్తులు, సంఘాలు మరియు దేశాలకు భయంకరమైన సవాళ్లను విసురుతూ ప్రపంచ ఆరోగ్య దృాఎశ్యంలో తీవ్ర మార్పును సూచి స్తోంది. నివారణ ఆరోగ్య సంరక్షణలో ఆవిష్కరణ మరియు ప్రాప్యతను పెంచడం అనేది మొత్తం ఆరోగ్య సంరక్షణ పరిశ్రమకు తప్పనిసరిగా ప్రాధాన్యత నివ్వాలి. అపోలో హాస్పిటల్స్లో, మేము అత్యంత వ్యక్తిగ తీకరించిన మరియు ప్రభావవం తమైన సేవలను అందించడానికి హెల్త్కేర్ డెలివరీ అడ్డంకులను అధిగమించడానికి సాంకేతికతను చురుకుగా అనుసంధానిస్తు న్నాము. అని అన్నారు



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ ఫేజ్-2 కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, రాజారెడ్డి, సలీముద్దిన్, శ్రీనివాస్, వెంకటచారి, రాధాకృాఎష్ణ, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి






సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో ఎన్నికల విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆద్వర్యంలో జరిగింది. ఈ శిక్షణ తరగతులను జిల్లా మాస్టర్ ట్రైనర్ అధికారి అయోధ్య రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెక్టర్ అధికారులకు విధులను గూర్చి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనది. అధికారులకు జారి చేయబడిన పోలింగ్ స్టేషన్లకు రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్లో అన్ని సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ చేపట్టేటప్పుడు ఆయా తాసిల్దార్, బిఎల్వోల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈవీఎం మిషన్లో డిస్ట్రిబ్యూషన్ నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసి కౌంటింగ్ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచే వరకు అదికారులదే బాధ్యత అని అన్నారు.పోలింగ్ డే రోజు మాక్ పోల్ ప్రక్రియ, ఈవిఎం మిషన్లు మొరాయిస్తే అతి త్వరగా మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసీఐ గైడెన్స్ ఉన్న అంశాలను జాగ్రత్తగా చదివి వాటి ప్రకారమే పోలింగ్ ప్రక్రియ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలనీ తెలిపారు. సెక్టర్ అధికారులు ఈవీఎం మిషన్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాడ్ అనుసంధానం నుండి పూర్తిగా క్లోజ్ చేసే వరకు ప్రతి విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అందరి అధికారులను సమన్వయంతో ఎన్నికల విధులను సక్రమంగా విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ డిపిఓ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో దుర్గమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట పన ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి.. తొలి రోజు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో హోమం గణపతి పూజ పుణ్యాహవాచనం అఖండ దీపారాధన. అభిషేకాలు తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.. భక్తులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్.. సీతారామారావు దేశ్పాండే. శ్రీహరి.. సతీష్ గౌడ్. పునయ్య. పూజారులు రాయల కృష్ణ శర్మ . మహేష్ శర్మ.. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..

# విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

## : పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలు సమాజంలో ఎంతో గుర్తింపునిస్తాయని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చిలపల్లి ఉన్నత పాఠశాలలో సోషల్ స్టడీస్ టీచర్ గా పని చేసిన రాజశ్రీ ఉపాధ్యాయురాలు పదవి విరమణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు రాజశ్రీని ఎంపీపీ తో పాటు ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఉపాధ్యాయురాలుగా రాజశ్రీ ఆయా గ్రామాలలో చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఆయన అన్నారు.. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలోకి తీసుకువెళ్లారని ఆమె చేసిన సేవలు గుర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. ఎంపిటిసి వీనా సుభాష్ గౌడ్. ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు రామచంద్ర చారి.. బొడ్ల శ్రీనివాస్ .. కుమార్.. . వెంకటేశం . మారుతి.. విజయ్ కుమార్.. అశోక్ రెడ్డి ప్రసన్న సుధీర్ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ఇందూర్ గ్రామ నాయకులు మామిడిపల్లి సొసైటీ చైర్మన్ హన్మంతు గారి కుమారుడి వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ . అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుల్తాన్, ఎంపీటీసీ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచు మాణిక్యం, ఆంధ్రప్రభ విలేకర్ ప్రశాంత్, నాడు నేడు విలేకర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జ

# బిజెపి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షునిగా చాకలి ఉపేందర్

మునిపల్లి : మునిపల్లి మండలం బిజెపి నూతన కార్యవర్గాన్ని గురువారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడిగా మండలంలోని పెద్ద గోపులారం గ్రామానికి చెందిన చాకలి ఉపేందర్ , ఉపాధ్యక్షులుగా పడమటి నాగిశెట్టి, శ్రీకాంత్ యాదవ్, జైపాల్ రెడ్డి, కృష్ణమూర్తి, సాయి, ప్రధాన కార్యదర్శులుగా రామ్ రఘు, రాజు, బస్వరాజ్, కార్యదర్శులుగా ధనుష్, పరుశరామ్, శివకుమార్, శివ ప్రసాద్, కోశాధికారిగా ప్రవీణ్, యువ మోర్చా అధ్యక్షునిగా శేఖర్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా శ్రీనిధి. కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా జువ్వాడి రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా నరసింహులు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా ఫహీం, బిసి మోర్చా అధ్యక్షునిగా మల్లేశం సభ్యులుగా అనిల్ తదితరులు నియమించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు ఉపేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డికి, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు లక్షల చెక్కు అందజేత



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఏపీజీవీబీ మంజీరా గ్రామీణ వికాస బ్యాంక్ రాయికొడ్ బ్రాంచ్ మేనేజర్ చేతుల మీదుగా పి ఎం జె జె బి వై చెక్ అందజేత రాయికొడ్ మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన రాగాపురం మీన ప్రమాద వశాత్తు మరణించడం జరిగింది. తను రాయికోడ్ లో గల ఏపీజీవీబీ బ్యాంకులో బ్యాంకు అధికారుల సూచనతో పి ఎం జె జె బి వై ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది.అ ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరిగింది దాని ద్వారా వచ్చిన రెండు లక్షల 2,00,000 ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయిన తన భర్త రాగాపురం మల్లేష్ కు ఏపీజీవీబీ రాయికోడ్ బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర గారి చేతుల మీదుగా రెండు లక్షల చెక్కును అందించడం జరిగింది. అనంతరం బ్యాంక్ మేనేజర్ సురేంద్ర మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడికి ఇన్సూరెన్స్ చేపించి కృషి చేసి దానివల్ల ఖాతాదారుల కుటుంబాలకు మేలే చేసే వారి కుటుంబాలకు ఎంతోగానో మీరు జరుగుతుంది అని చెప్పడం జరిగింది చనిపోయిన వ్యక్తి కి ఉన్న చిన్న పిల్లలను బ్యాంక్ అధికారులు బాగా చదువుకొని మంచి పొజిషన్ కి రావాలని మోటివేషన్ చేశారు. ఈ యొక్క కార్యక్రమం లో బ్యాంక్ అధికారులు మరియు సిరూర్ గ్రామ రాగాపురం అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ చౌరస్తా ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్ హోల్ సేల్ షాప్‌లో ఘరానా మోసం




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ చౌరస్తాలోని ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్ హోల్ సేల్ షాప్ లో ఘరానా మోసం జరుగుతోందని పలువురు వినియోగదారులు ఆరోపించడం కలకలం రేపుతున్నది. వస్తువుల ధరపై నకిలీ ఎమ్మార్పీ రేట్లు ముద్రించి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వస్తువుపై తయారుదారు ముద్రించిన ఎమ్మార్పీ ధరపై ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్ పేరుతో ఎమ్మార్పీ ధరను పెంచి చూపుతున్నారని దానిపై డిస్కౌంట్ పేరుతో వినియోగదారులను దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓ వినియోగదారులు నోట్ బుక్స్ కొనుగోలు చేసేందుకు వెళ్లగా ఈ వ్యవహారం బయటపడిందని అధిక ధరలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్ పై సంబంధింత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు